క్లుప్తంగా

ఇసుక వేలం

ముధోల్: ఇటీవల అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను పట్టుకోగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ శ్రీకాంత్ గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వేలంపాట నిర్వహించారు. వేలంలో 11 ట్రాక్టర్ల ఇసుకను రూ.24,900కు ముధోల్ గ్రామానికి చెందిన ఎండీ అతీఫ్ దక్కించుకున్నాడు. ఆర్ఐ నారాయణ్‌పటేల్, సిబ్బంది తదితరులున్నారు.

ఓకేఆర్ ఫౌండేషన్ చేయూత

ఖానాపూర్: పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన ఆకుల భూమక్క అనే పేద కుటుంబానికి ఓకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు నెలలకు సరిపడా రూ.10వేల విలువైన నిత్యావసర సరుకులను అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఒడ్డెపల్లి కృష్ణంరాజు సమకూర్చిన సరుకులను సభ్యులు గురువారం బాధిత కుటుంబానికి అందించారు.

సమ్మక్క సారలమ్మ జాతర



గద్దెల వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్ తండాలో సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జాతర కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి గిరిజనులతోపాటు సాధారణ ప్రజలు తరలివచ్చారు. నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

వ్యక్తిపై కేసు

నిర్మల్‌టౌన్: అసత్యాలు ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. సారంగాపూర్ మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని అదృశ్యమై 10 రోజులైనా పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టలేద ని.. అన్యమతస్తుడు ఆమెను కిడ్నాప్ చేసి అత్యాచారం చేశాడని ముత్యం అనే వ్యక్తి సామాజిక మాధ్యమంలో వైరల్ చేశాడన్నారు. తప్పుడు ప్రచారం చేసినందుకు సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మొక్కజొన్న పంట ధ్వంసం

కుంటాల: మండలకేంద్రం శివారులో మొక్కజొన్న పంటను బుధవారం రాత్రి అడవిపందులు ధ్వంసం చేశాయి. గ్రామానికే చెందిన రైతు జక్కుల ముత్యం నాలుగెకరాల్లో మొక్కజొన్న సాగు చేయగా సుమారు ఎకరం మేర చేనును అడవిపందులు ధ్వంసం చేశాయి. రూ.50వేల వరకు నష్టం వాటిల్లిందని.. అటవీ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు.

వరిపొలాలు పరిశీలన

ముధోల్: మండలంలోని చించాల గ్రామంలోని వరిపొలాలను ముధోల్ ఏరువాక శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా సాగు చేస్తున్న వరి పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు అందజేశారు. శాస్త్రవేత్తలు కె. విజయ్, కార్తీక్, రైతులు ఉన్నారు.

సామూహిక వ్రతాలు

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్‌లో మల్లన్న ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మల్లన్న దేవుడికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

నర్సరీ పరిశీలన

తానూరు: మండలంలోని సింగన్‌గాంలో ఉపాధిహామీ, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీని గురువారం ఈజీఎస్ ఏపీవో గంగాధర్ పరిశీలించారు. నర్సరీలో పెంచే పూలు, పండ్ల మొక్కలకు రోజు నీటిని అందించడంతోపాటు కూలీలకు ఉపాధి కల్పించాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఇసుక డంపులు సీజ్



డంపుల వద్ద పరిశీలిస్తున్న అధికారులు

సోన్: మండలంలోని గంజాల్ సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను గురువారం సీజ్ చేసినట్లు ఎస్సై గోపి, రెవెన్యూ అధికారులు తెలిపారు. 12 ట్రాక్టర్ల గల ఇసుకను నిల్వ చేశారని గుర్తించి సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఆర్ఐ రఫీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాల్వలు శుభ్రం చేయాలి

లోకేశ్వరం: గ్రామాల్లో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మండల ప్రత్యేకాధికారి రాజనర్సయ్య అన్నారు. గురువారం మండలంలోని రాయాపూర్‌కాండ్లీలో మురుగుకాలువలు, నర్సరీ, పల్లె ప్రకృతివనం పరిశీలించారు. ఇంటిపన్నులను వందశాతం వసూలు చేయాలని ఆయన.. సిబ్బందికి సూచించారు. పిచ్చిమొక్కలను తొలగించి.. నర్సరీలో పెరుగుతున్న మొక్కలు ఎండిపోకుండా చూడాలని పేర్కొన్నారు. వారి వెంట ఈవోపీఆర్డీ సోలమాన్‌రాజ్, కార్యదర్శి నారాయణ్ ఉన్నారు.

సరస్వతీ నిలయంలో సమస్యలు

- కుంటాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో సౌకర్యాలు కరువు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- బిల్లులు రాక నిలిచిన పనులు
- ఆరుబయట భోజనాలు



ఆరుబయట భోజనం చేస్తున్న విద్యార్థులు



అసంపూర్తిగా కిచెన్ షెడ్డు నిర్మాణం

కుంటాల: సర్కారు బడుల్లో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని పాలకులు, అధికారులు పేర్కొంటున్నా.. కుంటాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు – మన బడి కింద పాఠశాలకు నిధులు మంజూరైనా.. పూర్తిస్థాయిలో విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఈ పాఠశాలలో 160 మంది విద్యార్థులు..

కుంటాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 160 మంది విద్యార్థులు చదువుతుండగా.. 12 మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో మన ఊరు–మన బడి కింద ఈ పాఠశాల భవన నిర్మాణానికి రూ.కోటి 52 లక్షలను మంజూరు చేశారు. అప్పటి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి 2023, ఫిబ్రవరి 2న పనులకు భూమిపూజ చేశారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ఏడు గదులతో భవనం నిర్మించారు. ఇందులో 8, 9, 10 తరగతులు నిర్వహిస్తుండగా ఒక గది హెచ్ఎంకు, మరో గది సిబ్బందికి, రికార్డులు భద్రపరిచేందుకు మరో గదిని కేటాయించారు. 6,7 తరగతుల విద్యార్థులకు పాత భవనంలో పాఠాలు బోధిస్తున్నారు.

రెండేళ్లుగా నిలిచిన పనులు..

పూర్తిస్థాయిలో నిధులు మంజూరు కాకపోవడంతో పనులు అసంపూర్తిగా మిగిలాయి. డైనింగ్‌హాల్, కిచెన్‌షెడ్ పనులు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఆరు బయటే భోజనాలు చేస్తున్నారు. వంటగది లేక మధ్యాహ్న భోజన సిబ్బంది ఆరు బయట వండుతున్నారు. సరిపడా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ట్యాంకు నిర్మించకపోవడంతో తాగునీటికి తంటాలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయించి.. పనులు పూర్తి చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం..

కుంటాల ఉన్నత పాఠశాలలో చేపట్టిన పనులకు సంబంధించి రూ.50లక్షలు మాత్రమే మంజూరయ్యాయి. బిల్లులు రాక, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ నిర్మాణ పనులు నిలిచాయి. నిధుల మంజూరు కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పనులు పూర్తి చేస్తాం.

– రఘు, ఆర్‌అండ్‌బీ ఏఈ

ఇబ్బందులు పడుతున్నాం



తాగునీటి సౌకర్యం లేదు. కొత్త భవనం వద్ద మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించలేదు. పాతవి సరిపోవడం లేదు. బయటకు వెళ్తూ ఇబ్బందులు పడుతున్నాం.

– విశాల్, విద్యార్థి

పనులు పూర్తి చేయాలి



పాఠశాలలో పనులు పూర్తి కాకపోవడంతో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేస్తే బాగుంటుంది.

– ముత్యం, హెచ్ఎం

ఎన్‌ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక



భైంసారూరల్ : ఎంపికైన విద్యార్థులు

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతికి చెందిన తొమ్మిది మంది విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్)కు ఎంపికైనట్లు ఇన్‌చార్జి హెచ్ఎం పురుషోత్తం తెలిపారు. ఎంపికైన వారిలో కాల్వ రిత్విక్ తేజ, బుస్సోల్ల ఆదిత్య, వినయ్‌కుమార్, మధుప్రియ, జాదవ్ వెన్నెల, మేకల అదేశ్‌కుమార్, వడ్నాల వినోద్, బిజ్జూరి వంశీ, బిజ్జూరి వరుణ్ సాయి ఉన్నారు. వీరికి నాలుగేళ్లపాటు ఏడాదికి రూ.12వేల చొప్పున ఉపకార వేతనం అందనుంది. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

భైంసారూరల్: మండలంలోని కామోల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్‌నకు ఎంపికైనట్లు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్‌రావు గురువారం తెలిపారు. గతేడాది నవంబర్‌లో రాసిన పరీక్షలో జాన్నవిరెడ్డి, మధులత, అనూష, రాజేశ్ ప్రతిభ కనబరిచారు. ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ సుభాశ్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

తానూరు: మండలంలోని బోసి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ తెలిపారు. విజయలక్ష్మి, ప్రణయ్, శ్రీకర్, అక్షర, శివశంకర్, సాలోక, ప్రవీణ్‌కుమార్, ఆర్య ఎంపికవగా పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.



కుంటాల: సదియా నాజ్

కుంటాల మండలంలోని ఓలా ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న సదియా నాజ్ అనే విద్యార్థిని ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికై ంది. హెచ్ఎం రాహుల్‌కుమార్, మాజీ సర్పంచ్ కనీస్ ఫాతిమా విద్యార్థిని అభినందించారు.

ఆడపిల్లలు బాగా చదువుకోవాలి



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న అధికారులు

ఖానాపూర్: చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు ఉంటుందని.. ఆడపిల్లలు బాగా చదువుకోవాలని మహిళా సాధికారత కేంద్రం మిషన్‌శక్తి జెండర్ స్పెషలిస్టులు జ్యోతి, మౌనిక అన్నారు. గురువారం పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకులంలో గురువారం బేటీ బచావో.. బేటీ పడావోపై అవగాహన కల్పించారు. లింగ సమానత్వం, ఆడపిల్లల చదువు ప్రాముఖ్యత, బాలిక సాధికారత, చైల్డ్ సర్వీసులు తదితర విషయాలను వివరించారు.

మామడ: మండలకేంద్రంలోని కేజీబీవీలో గురువారం బేటీ బచావో బేటీ పడావో పథకంపై విద్యార్థినులకు మిషన్ శక్తిజెండర్, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది అవగాహన కల్పించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, ఆరోగ్య పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఎస్‌వో జ్యోతి, మిషన్‌శక్తి జెండర్ స్పెషలిస్టు శైలజ, సిబ్బంది పద్మావతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి’



జనార్దన్‌రెడ్డిని సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ఖానాపూర్: త్వరలో జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రితేశ్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సీఎంరావ్ గార్డెన్ ఫంక్షన్‌హాలులో బీజేపీ టీచర్స్ అండ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్‌షాప్‌కు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, రవి పాండే, అంకం మహేందర్, ఉపేందర్, శ్రీనివాస్, లక్ష్మణ్, వెంకటేశ్, రాజలింగం, మధుసూదన్, రమేశ్, ప్రకాశ్, సంతోష్, లింబాద్రి, సురేందర్, ప్రశాంత్, మహేశ్ తదితరులున్నారు.

కుంటాల: బీజేపీ బలపరిచిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కకొమురయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జులు హరినాయక్, శివ చంద్రగిరి పేర్కొన్నారు. గురువారం కుంటాలలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. 25మంది ఓటర్లకో ఇన్‌చార్జిని నియమించి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించాలని కోరారు. మాజీ ఎంపీపీలు అప్క గజ్జారాం యాదవ్, జీవీ.అరుణ రమణారావు, మండల ఇన్‌చార్జి సాయి సూర్యవంశీ, అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, కేశెట్టి అశోక్‌కుమార్, నవీన్, చంద్రకాంత్ పటేల్, గజేందర్ తదితరులున్నారు.

నిర్మల్‌ఖిల్లాగేట్: భారతీయ జనతా పార్టీ బలపరుస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం జిల్లాకేంద్రంలోని పెన్షనర్ సంఘ భవనానికి వచ్చారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు జనార్దన్‌రెడ్డిని సత్కరించారు. పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న, ఉద్యోగ సంఘ నాయకులు గోజ్జ జనార్దన్, విలాస్, బొడ్డు లక్ష్మణ్, కూన పోశెట్టి ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



భోజనం పరిశీలిస్తున్న ఎంపీడీవో రాధ

లక్ష్మణచాంద: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో రాధ.. ఎస్‌వో సవితకు సూచించారు. గురువారం లక్ష్మణచాంద కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి.. విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. వార్షిక పరీక్షల సమయంలో ఇబ్బంది రాకుండా చూడాలని పేర్కొన్నారు.

కుంటాల: విద్యార్థులకు రుచికర భోజనం అందించాలని తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. గురువారం కుంటాల ఆదర్శ పాఠశాలలోని వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ



బాసర : శిక్షణలో పాల్గొన్న అధికారులు

బాసర:త్వరలో నిర్వహించే స్థానికసంస్థల ఎన్నికల నేపథ్యంలో బాసర ఆర్జీయూకేటీ కళాశాలలో గురువారం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముధోల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన అధికారులకు శిక్షణనిచ్చినట్లు డీఎల్‌పీవో సుదర్శన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎంపీవో గంగాసింగ్, ఇతర మండలాల అధికారులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్వరలో జరిగే రెండో సాధారణ ఎన్నికలపై స్టేజ్–1, స్టేజ్–2 రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నిర్మల్ డీఎల్‌పీవో రమేశ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఎంపీడీవో సునీత, ఎంపీవో రత్నాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

లక్ష్మణచాంద: స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంలో భాగంగా గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో రాధ సమావేశమయ్యారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలపై చర్చించారు. ఇందులో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, బీజేపీ నాయకులు గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ తరఫున ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ హాజరయ్యారు.

ఐకేరెడ్డి పరామర్శ

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామ మాజీ సర్పంచ్ ఉల్వాజీ హైమావతి అత్తమ్మ ఉల్వాజీ చంద్రవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించా రు. ఈ విషయం తెలిసి మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, అల్లోల సురేందర్‌రెడ్డి, రాజేందర్, రాజేశ్వర్, సీరాజ్, భూమన్న, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు

నిర్మల్‌టౌన్: మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని నిర్మల్ డిపో పరిధిలోని ప్రముఖ శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి అన్నారు. గురువారం నిర్మల్ డిపోలో కంట్రోలర్లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. భక్తుల రద్దీకి అనుగుణంగా కదిలే పాపహరేశ్వర్, బూరుగుపల్లి, కాల్వ ఇతర శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని పేర్కొన్నారు. ఇబ్బందులు తలెత్తకుండా గమ్యస్థానాలకు చేర్చాలని కంట్రోలర్లకు సూచించారు. అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, అసిస్టెంట్ ఇంజినీర్ నవీన్‌కుమార్, కంట్రోలర్లు తదితరులు ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న కమిషనర్ రాజేశ్‌కుమార్

భైంసాటౌన్: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.రాజేశ్‌కుమార్ సూచించారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గురువారం పట్టణంలోని పలు కాలనీల్లో ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంట్లోనే తడి, పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరణ వాహనాలకు అప్పగించాలని సూచించారు. అనంతరం ఆస్తిపన్ను వసూలులో పాల్గొన్నారు. మున్సిపల్ మేనేజర్ గౌరీశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనీస్, సిబ్బంది ఉన్నారు.

బాక్స్ క్రికెట్ పోటీలు

నిర్మల్‌ఖిల్లాగేట్: నిర్మల్‌రూరల్ మండలం కొండాపూర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాక్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం మాజీ కౌన్సిలర్ రాజేందర్ ప్రారంభించారు. ఈ టోర్నీలో 40 జట్లు పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ 25 వేలు, తృతీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.15 వేల పారితోషికం అందిస్తామని వివరించారు.

‘సేవ చేసిన వారిని గెలిపించండి’



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి ఇన్నారెడ్డి

నిర్మల్: ఉపాధ్యాయ ఓటర్లు రియల్ ఎస్టేట్, ప్రైవేటు వ్యాపారాలు చేసి సంపాదించిన డబ్బులతో ప్రలోభపెట్టే వారిని దూరం పెట్టి.. సేవ చేసినవారిని, విద్యారంగాన్ని కాపాడేవారిని గెలిపించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి అన్నారు. ఆయన గురువారం బాసరలో సరస్వతీ అమ్మవారికి పూజలు చేసి నిర్మల్‌లో ప్రచారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. సీపీఎస్ రద్దు, ఏకీకృత సర్వీసు రూల్స్, నగదు రహిత వైద్యకార్డులు, పెండింగ్ నిధులు విడుదల, పీఆర్సీ, కేజీబీవీ సిబ్బందికి రెగ్యులర్ స్కేల్, మోడల్, గురుకులాల బోధన సిబ్బందికి 010 పద్దు వేతనాలు మొదలగు సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశామని వివరించారు. అసలైన ఉపాధ్యాయ, విద్యారంగ సేవకుడినై న తనను శాసనమండలికి పంపాలని కోరారు. ఆ యన వెంట పలు సంఘాల నాయకులు ఉన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్‌కుమార్

నిర్మల్‌టౌన్: విద్యారంగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన టీపీటీఎఫ్ అభ్యర్థి వై.అశోక్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి బెనిఫిట్స్ అందక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఉద్యమాలతో సంబంధం లేని వారు డబ్బు, పలుకుబడితో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు యత్నిస్తున్నారని.. వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శంకర్, అశోక్ కుమార్, విజయ్‌కుమార్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామానికి చెందిన జక్క చిన్నోళ్ల గంగాధర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గొల్ల మల్లయ్య, బొల్లి దయాకర్, కేశెట్టి మల్లయ్య, కిరణ్‌రావ్, రేమ్మాయి సాగర్ తదితరులు ఉన్నారు.

ముజ్గిలో ఘనంగా రథోత్సవం



ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ

నిర్మల్‌రూరల్: మండలంలోని ముజ్గి గ్రామంలో మల్లన్న జాతర కొనసాగుతోంది. గురువారం రథోత్సవం వైభవంగా నిర్వహించగా భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఏఎస్పీ రాజేశ్ మీనా ఆధ్వర్యంలో బందోబస్తు పర్యవేక్షించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

సంక్షిప్త వార్తలు

ఆలయంలో పూజలు

కుంటాల:మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. ఆలయంలో ఉదయం గోపూజ, బాబాకు మంగళ స్నానం, అలంకరణ, అభిషేకం, అర్చన కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు బాబాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

నేడు జాతర

పెంబి: మండలంలోని మందపల్లి గ్రామంలో పెద్దమ్మ జాతర, కల్యాణం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

వర్క్‌షాపునకు రావాలి

లోకేశ్వరం: మండలకేంద్రంలోని వేంకటేశ్వర కల్యాణ మండపంలో మండలస్థాయి ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు బీజేపీ మండల కన్వీనర్ సాయన్న ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఇన్‌చార్జులు, మండల పదాధికారులు, నాయకులు హాజరవాలని కోరారు.

పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యం



హాజరైన మహిళలు

భైంసారూరల్: పోషకాహారం తీసుకుంటే మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారుతారని మండల సమాఖ్య ఏపీఎం లక్ష్మణ్ అన్నారు. గురువారం భైంసా పట్టణంలోని మండల స మాఖ్య కార్యాలయంలో మహిళలు, వీవోఏలకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ.. మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు లక్ష్మణ్, భీంరావు, లావణ్య, లక్ష్మణ్, రమేశ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, లక్ష్మీ, మహిళలు, వీవోఏలు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.